# భారత రక్షణ దళాలకు సంఘీభావం...ప్రతిఒక్కరి కర్తవ్యం...



**- మురళీనాయక్ చిత్రపటానికి ఘన నివాళులు...**

**మడకశిర నియోజకవర్గం వైస్సార్సీపీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప**

**మడకశిర స్వర్ణ సాగరం మే 11**

దాయాది దేశం పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో వీరోచితంగా పోరాడుతున్న భారత రక్షణ దళాలకు సంఘీభావం తెలపడం, భారతీయులుగా ప్రతి పౌరుని కర్తవ్యం అని మడకశిర నియోజకవర్గం వైస్సార్సీపీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప అన్నారు. మడకశిరలోని వాల్మీకి విగ్రహం నుండి డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ సర్కిల్ వరకు ఈరలక్కప్ప ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, జాతీయ జెండాను మరియు క్యాండిల్ చేతబట్టి ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన మురళీనాయక్ చిత్రపటానికి ఘన నివాళులు అర్పించి, సెల్యూట్ చేసిన అనంతరం మీడియాతో ఈరలక్కప్ప మాట్లాడుతూ.....ఆపరేషన్ సింధూర్ లో పాకిస్తాన్ తో జరుగుతున్న యుద్ధంలో వీరమరణం పొందిన ఆర్మీ జవాన్ మురళీనాయక్ అనంతపురం జిల్లాకు చెందిన వ్యక్తి కావడం ఎంతో గర్వంగా ఉందని, దేశ రక్షణలో మా ప్రాంతానికి చెందిన వ్యక్తి ఉండడం ఈ ప్రాంతానికి గర్వకారణమని తెలిపారు. రానున్న కాలంలో కేంద్ర బలగాలు చేసే యుద్ధానికి ప్రతి ఒక్కరూ అండగా, సంఘీభావంగా నిలవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈరలకప్పని కలిసిన మడకశిర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఉప్పరపల్లి శివన్న



**గుడిబండ స్వర్ణ సాగరం మే 11**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు శ్రీ సత్య సాయి జిల్లా మడకశిర తాలూకా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుగా అమరాపురం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన శివన్న నియమితులైన సందర్భంగా నేడు పలారం స్వగృహంలో మడకశిర నియోజకవర్గం వైస్సార్సీపీ సమన్వయకర్త ఎస్ ఎల్ ఈరలక్కప్ప నూ కలిసి శాలువా కప్పి పూలమాల వేసి ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన మడకశిర తాలూకా ఎస్సీ సెల్ అధ్యక్షులు శివన్న. ఈ సందర్భంగా శివన్న మాట్లాడుతూ నాపైన నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ మరియు ఈరలక్కప్ప కు ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా శివన్న మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కష్టపడుతూ ప్రభుత్వ వ్యతిరేకతను ప్రజల్లోకి తీసుకెళుతూ పార్టీ ప్రతిష్టతను పెంచుతానని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు నాయకులకు ఏ కష్టం వచ్చినా ధైర్యంగా నిలబడతానని పార్టీ కోసం నిరంతరం కష్టపడుతానని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గంగవరంలో ఘనంగా ఎంఆర్పీఎస్ నాయకులు దామెర్ల రమేష్ జన్మదిన వేడుకలు



**కోవూరు, స్వర్ణ సాగరం, మే 11:**

కోవూరు మండలం గంగవరం గ్రామానికి చెందిన ఎంఆర్పీఎస్ నాయకులు దామెర్ల రమేష్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఆయన అభిమానుల మధ్య అంగరంగ వైభవంగా జరిగాయి. రమేష్ అభిమానులు గ్రామంలో భారీ ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి, బాణాసంచా కాల్చి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా రాత్రి జరిగిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాటూరు నీటి సంఘాల ఉపాధ్యక్షులు, జొన్నవాడ మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ శింగారెడ్డి లక్ష్మీనరసారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన దామెర్ల రమేష్‌కు కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ వేడుకల్లో జిల్లా యానాదుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మాణికల మురళి మరియు జిల్లా వ్యాప్తంగా ఉన్న రమేష్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంతకుముందు గ్రామస్తులు స్థానిక దేవస్థానంలో రమేష్ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు.

తమ ప్రియతమ నాయకుడి పుట్టినరోజును ఇంత ఘనంగా నిర్వహించిన అభిమానులకు దామెర్ల రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ వేడుకలు గంగవరం గ్రామంలో సందడి వాతావరణాన్ని నెలకొల్పాయి.

# గ్రామాల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్





**కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలిసి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**

**గుడిపాల మండలంలో రూ.13.86 కోట్ల అభివృద్ధి పనులకు శ్రీకారం**

**గుడిపాల స్వర్ణసాగరం మే 11 :**

గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో కలిసి గుడిపాల మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. మొదటగా గత కొన్ని ఏళ్లుగా గుంతలు మయమయిన వాహనాల ప్రయాణానికి ఇబ్బందిగా మారిన పానాటూరు వై-జంక్షన్ రోడ్డును ప్రారంభించారు. రూ.2.30 కోట్లతో ఈ రోడ్డును అభివృద్ధి చేసి ప్రయాణికులకు ఉపశమనం కలిగించామన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయం వద్ద వివిధ అభివృద్ధి పనుల నిమిత్తం ఏర్పాటుచేసిన పైలాన్ ను ఆవిష్కరించారు. మండలంలో ఉపాధి హామీ, ఉద్యాన శాఖ, జిల్లా పరిషత్, మండల పరిషత్, జిపి నిధ్ను రూ.13.86 కోట్లతో చేపట్టనున్న 279 పనులకు శంకుస్థాపనలు చేశారు. పశుమంద, వసంతాపురం, కట్టకిందపల్లి, కొల్లావూరు,బట్టువాళ్ళూరు గ్రామాల్లో గోకులం షెడ్లు, నీటి తొట్టెలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. కూటమి ప్రభుత్వంలో ప్రజలకు మెరుగైన వసతులు కల్పించేందుకు వీలుగా అభివృద్ధి పనులు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామంలో రోడ్లు, లైట్లు, వీధి దీపాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో చుడా చైర్ పర్సన్ కఠారి హేమలత, ఎంపీడీవో శీరీష, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మండల పార్టీ అధ్యక్షుడు సుబ్బానాయుడు, చంద్ర ప్రకాష్, బాలాజీ నాయుడు, అనీల్, సాంబశివ నాయుడు, హేమాద్రి నాయుడు, రవి నాయుడు,శంకర్ నాయుడు,బాలసుబ్రమణ్యం యాదవ్ ,ఎంపీటీసీలు, సర్పంచులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ఉమ్మడి పార్టీ నాయకులు, ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ ఉగ్రదాడిలో మృతి చెందిన మురళి నాయక్ పై పూజలు





**బంగారుపాళ్యం.స్వర్ణసాగరం.మే 11**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండల పరిధిలోని నలగాంపల్లి కొండపై వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం పాకిస్తాన్ ఉగ్రవాద దాడిలో మరణించిన గోరంట్ల మండలం తల్లి తాండ గ్రామానికి చెందిన ఆర్మీ వీర జవాన్ మురళి నాయక్ మృతి చెందినందున మురళి నాయక్ పై బంగారుపాళ్యం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎన్ పి జయప్రకాష్ నాయుడు కుమారుడు ఎన్ పీ పృధ్వి అర్చన చేసి తన ప్రగాఢ సానుభూతిని భగవంతుని ముందు తెలియజేశారు. అదేవిధంగా భరతమాత మూడు రంగుల జెండాను ఊపి పాకిస్తాన్తో పోరాటాలు చేస్తున్న మన ఆర్మీ వీర జవానులకు భగవంతుని ఆశీస్సులు మెండుగా కలగాలని వెంకటేశ్వర స్వామిని ప్రార్థించారు. భారతదేశాన్ని రక్షించే మన సైనికులకు మంచి బలాన్ని చేకూర్చాలని వారి ప్రాణాలను కాపాడాలని ఎన్ పీ పృథ్వి తన సొంత గ్రామంలో వెలసిన వెంకటేశ్వర స్వామిని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో వెలుతురు చేను సంతోష్, నలగాంపల్లి బిసి యువ నాయకుడు వెంకటేష్ శ్యామ్,బాబ్జి,కిరణ్, విక్రమ్,బాబు,సోము, ప్రభాస్ తదితరులు ఉన్నారు

# గుండె నిపుణుల ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన




**పంచాయతీ కార్యాలయ ఆవరణలో ప్రారంభించిన సీ.ఐ.జయచంద్ర**

**రేణిగుంట స్వర్ణ సాగరం మే 11**

రేణిగుంట పంచాయతీ కార్యాలయ ఆవరణలో తిరుపతి పట్టణ ప్రముఖ గుండె వైద్య నిపుణులు కలిగిన శ్రీ వెంకట సాయి హృదయాలయ హాస్పిటల్ మరియు బిగ్ టీవీ సంయుక్తంగా నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి ప్రజలు విశేషంగా విచ్చేసి వైద్య సేవలు ఉచితంగా పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిఐ జయచంద్ర విచ్చేసి ప్రారంభించారు. ఈ వైద్య శిబిరాన్ని శ్రీ వెంకట సాయి హృదయాలయ తమ 25 మంది వైద్య బృందం తో రేణిగుంట పంచాయతీ ఆవరణకి చేరారు. వైద్య శిబిరం గురించి రేణిగుంట మండలం ప్రజలకు ముందుగా తెలియచేసినందుకు రోగులు స్వచ్ఛందంగా తెల్లవారి 9 నుండి సాయంత్రం 5 వరకు దీర్ఘకాలిక గుండె రోగాలకి మరియు స్త్రీల సంబంధిత రోగుల వైద్యం చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట పట్టణ పోలీస్ ఇన్స్పెక్టర్ జయచంద్ర సర్పంచ్ నగేష్ ఆశా స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు జూలియన్ రాజు ముఖ్య అతిథులుగా పాల్గొని ఇటువంటి కార్యక్రమాలు ప్రజలకు స్వచ్ఛందంగా సేవనందించే కార్యక్రమాలను ఉద్దేశించి కార్యనిర్వహకలు శ్రీ వెంకట సాయి హృదయాలయ హాస్పిటల్ వారికి బిగ్ మరియు బిగ్ టీవీ సమస్త కి అభినందనలు తెలిపారు. ఈ వైద్య శిబిరానికి సుమారు 300 మంది రోగులు పాల్గొని వైద్య సేవలు పొందారు.

# వైయస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సచివాలయం కన్వీనర్ అంజలి




**మడకశిర స్వర్ణ సాగరం మే 11**

మడకశిర నియోజకవర్గం నుండి సమన్వయకర్త ఈరలక్కప్ప వైకాపా కేంద్ర పార్టీ కేంద్రాలయం తాడేపల్లి నుండి వచ్చిన పిలుపుమేరకు నియోజకవర్గ వైకాపా పెద్దలతో కలిసి కేంద్ర పార్టీ కార్యాలయానికి చేరుకుని ప్రజా ప్రతినిధుల సమావేశంలో పాల్గొని మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గ పార్టీ బలోపేతంపై మరియు పలు విషయాలను చర్చించినట్టు రాబోయే ఎన్నికల్లో తప్పకుండా వైకాపా జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేసినట్లు ఈరలక్కప్ప తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ మడకశిర నియోజకవర్గానికి తప్పకుండా అభివృద్ధికి పాటు పడతానని యువకులకు మరియు నిరుద్యోగులనూ గుర్తించి సముచిత స్థానం కల్పిస్తానని దిశా నిర్దేశం చేశారు. వైస్ జగన్ మోహన్ రెడ్డి కార్యకర్తలకు అండగా ఉంటానని మాట ఇచ్చారని సచివాలయ కన్వీనర్ అంజలి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మడకశిర సీనియర్ వైస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ రాష్ట్ర అంగన్వాడీ విభాగ జనరల్ సెక్రటరీ తమ్మినేని సుజాత జన్మదిన వేడుకలు

**కనిగిరి స్వర్ణ సాగరం మే 11**



వైసీపీ రాష్ట్ర అంగన్వాడీ విభాగం జనరల్ సెక్రటరీ తమ్మినేని సుజాతకు వైసీపీ కనిగిరి నియోజకవర్గం అంగన్వాడీ వింగ్ అధ్యక్షురాలు అయిమెల్ల నాగమణి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాబోయే కాలంలో సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో మంచి పదవులు పొంది ప్రజలుకు సేవచేయాలని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలోవైస్సార్సీపీ కనిగిరి మహిళ నాయకురాలు షేక్ నాగూర్ బి షకీలా బేగం తదితరులు పాల్గొన్నారు.

